




19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 22 నవంబర్ 2025 పేజీలు 8


## పెనుగంచిప్రోలులో

# దొంగలపై నిఘా నేత్రం





- 171 సీసీ కెమెరాలతో 24 గంటలూ డేగ కన్ను
- చోరీ చేసినా ఇట్టే పసిగట్టేలా వ్యవస్థ పటిష్టం
- గంటల వ్యవధిలోనే కేసులను ఛేదిస్తున్న పోలీసులు
- శభాష్ పోలీస్ అంటున్న పెనుగంచిప్రోలు వాసులు




పెనుగంచిప్రోలులో గతంలో భయానక వాతావరణం ఉండేది. ఇళ్ళల్లో దొంగతనాలు, దేవాలయాల్లో హుండీలు ఎత్తుకెళ్ళిపోవడం, మహిళల మిస్సింగ్ ఇలా ఒక్కటి కాదు రెండు కాదు పోలీసులకు ప్రతి కేసు సవాల్ గానే మారేది. కాలానుగుణంగా పోలీసులు ట్రెండ్ మార్చారు. సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకొని దొంగల ఆట కట్టిస్తున్నారు. ఎటువంటి నేరం చేసినా పోలీసులు గంటల వ్యవధిలోనే కేసులను ఛేధిస్తున్నారు. దీంతో పెనుగంచిప్రోలు మండల వాసులు శభాష్ పోలీస్ అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.


వివరాలు 2లో




## చట్టాన్ని ఉల్లంఘించే

# స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

- ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి
- క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ - కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ...


2


# పూర్తిగా పక్వానికి రాని ధాన్యం కోత కొయ్యొద్దు

నేరుగా మిల్లులకు ధాన్యం పంపొద్దు

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ


2లో




(మొదటిపేజీ తరువాయి)



## చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పన్నెండు దరఖాస్తులను, పదమూడు రెన్యువల్ దరఖాస్తులను, పందొమ్మిది మార్పుచేర్పుల (మోడిఫికేషన్) దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా సరోగసీకి సంబంధించిన నాలుగు దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**సుఖప్రసవ సాధనం - యోగాసనం**

సుఖ ప్రసవానికి యోగాసనాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గర్భిణులకు ఉపయోగపడే యోగాసనాల పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలను రక్షించాలని తెలిపే పోస్టర్లను కూడా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో క్లీన్ విలేజ్ పేరిట శ్రమదానం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ గ్రీన్ గార్డ్స్ ని టీం లుగా ఏర్పాటు చేసి వారికి పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షకులుగా ఏర్పాటు చేసి పోతేపల్లి గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు.రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, గ్రామంలోని చెత్తని శుభ్రం చేసి తడి పొడి చెత్తగా వేరు పరచి ఎస్ డబ్ల్యు పీసీ షెడ్ కి తరలించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కాగిత మాట్లాడుతూ పల్లెలు స్వచ్ఛంగా ఉన్నప్పుడే గ్రామీణులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా అందించడం వల్ల గృహాల్లో పరిశుభ్రత పరిఢవిల్లుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎంపిడివో సి హెచ్ వెంకటేష్ మాట్లాడుతూ చెత్తను క్లాప్ మిత్రలకి ఇవ్వకుండా ఇళ్లలో ఉంచడం ద్వారా కాలుష్య వ్యాప్తి చెందుతుందని తెలిపారు. కార్యదర్శులు ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతూ ప్రజలకి తడి పొడి చెత్త పై అవగాహన కల్పించాలని చెప్పారు. శ్రమదానం అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణలో భాగంగా క్లాప్ మిత్రాలకు చెత్త సేకరణ లో అవలంభించాల్సిన పద్ధతులను వివరించారు. స్వచ్ఛ రథం పై కూడా అవగాహన కల్పించి ఇంటింటికీ తిరిగి పనికి రాని వస్తువులను, ప్లాస్టిక్ వస్తువులను, అట్ట పెట్టెలను తీసుకుని దానికి బదులుగా ప్రజలకు నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో ఎ. బాలకృష్ణారావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, పార్టీ నాయకులు పామర్తి నాగరాజు, కమ్మిలి మధు, కూటమి నాయకులు, పోతేపల్లి కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీఎం చర్చి ఆవరణలో క్రీస్తు రాజు మహోత్సవ వేడుకలు

**నాగాయలంక నవంబర్ 21 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో గల ఆర్సీఎం చర్చి ప్రాంగణంలో రెవరెండ్ ఫాదర్ దొడ్డ.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రీస్తు రాజు మహోత్సవ వేడుకలు తొలి రోజు దైవ విశ్వాసుల మధ్య ప్రారంభోత్సవం గావించినారు. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా ఏలూరు వాస్తవ్యులు, జేనియర్ స్వస్థత వరం కలిగిన ఫాదర్‌చే తొలి రోజు ప్రసంగా కార్యక్రమం జరిపించినారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి విచ్చేసినటువంటి దైవజనులు విశ్వాశులు సంఘ పెద్దలు ఉపదేశకులు మటకన్యలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# పెనుగంచిప్రోలులో దొంగలపై నిఘా నేత్రం









**171 సీసీ కెమెరాలతో 24 గంటలూ డేగ కన్ను**

**చోరీ చేసినా ఇట్టే పసిగట్టేలా వ్యవస్థ పటిష్టం**

**గంటల వ్యవధిలోనే కేసులను ఛేదిస్తున్న పోలీసులు**

**శభాష్ పోలీస్ అంటున్న పెనుగంచిప్రోలు వాసులు**

పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ : పెనుగంచిప్రోలు... ఒకవైపు ఆధ్యాత్మిక ప్రాంతం..మరోవైపు పల్లెటూరు వాతావరణం...ప్రజలు కలుపుకోలు తనంతోనే ప్రతి ఒక్కరితో తత్సంభంధాలు కలిగిఉంటారు. అయితే పెనుగంచి ప్రోలు దేవస్థానం గడిచిన ఏళ్లలో భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో దొంగల కన్ను ఈ మండలంపై పడింది. ఇంకేముంది వరుస దొంగతనాలు, కిడ్నాప్, చైన్ స్నాచింగ్ లు, బైక్ ల దొంగతనాలతో ప్రజలను హడలెత్తించేవారు. దీంతో పోలీసులు దొంగల ఆటలకు చెక్ పెట్టేలా పెనుగంచి ప్రోలులో సీసీ కెమేరా లను పటిష్టం చేశారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాలతో డిసిపి, ఏసిపి, సిఐ, ఎస్ ఐ స్థాయి అధికారులు దొంగల కట్టడిపై ఫోకస్ పెంచారు.

**సీసీ కెమేరాలతో కేసుల ఛేదనలో ఇలా..**

పెనుగంచిప్రోలులో ఇప్పటిదాకా 171 సీసీ కెమేరాలను అమర్చారు. అనుమానితులు ఎవరు ఊరిలోకి వచ్చినా నిఘా నేత్రం పసిగట్టేస్తుంది. దొంగతనాలు చేసినా కిడ్నాప్‌లకు పాల్పడినా బైక్ దొంగతనాలు చేసినా ఇట్టే దొరికిపోయేలా నిఘా వ్యవస్థను పటిష్టం చేశారు. గడిచిన రోజుల్లో గంటల వ్యవధిలోనే కేసులను ఛేదించారు. అందులో మహిళల మిస్సింగ్ లు, చైన్ స్నాచింగ్, 2 బైక్ దొంగతనాలు, హుండీ దొంగతనాలు, హిట్ అండ్ రన్, ఇంటి దొంగతనం, బ్యాటరీస్ దొంగతనాలు ఇలా ఒకటి రెండు కాదు కేసులన్నీ గంటల వ్యవధిలోనే ఛేదించినవే.. అలాగే వెండి కిరీటం, వెండి ఖడ్గం, వెండి పాదాలు, వెండి మీసాలు మొత్తం సుమారు 1.5 కిలోల వెండి ఆభరణాలు, బంగారు మంగళసూత్రాలను దొంగతనం చేసిన పారిపోయిన కేసును నిఘా నేత్రం ద్వారా ఛేధించి దొంగలను పట్టుకున్నారు. ఇందులో చాలా కేసుల్లో ఎటువంటి క్లూస్ కూడా దొరకలేదు. నిఘా నేత్రం ద్వారానే పట్టుకున్నవే. దీంతో పెనుగంచి ప్రోలు మండలంలో మరిన్ని సీసీ కేమేరాలు ఏర్పాటు చేస్తే అరకొర చోరీలు జరిగే అవకాశం కూడా ఉండదనేది పోలీసుల అభిప్రాయం. ఆధ్యాత్మిక కేంద్రం కాబట్టి దొంగలు అడపా దడపా విజృంభించే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి చోట ఏర్పాటు చేస్తే చోరీల నియంత్రణ సాధ్యమవుతుందంటున్నారు స్థానిక పోలీసులు. ఈ నేపథ్యంలో మండలంలో సురక్ష, సురక్షా డివైన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ దొంగలకు చెక్ పెట్టేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు పోలీసుల సూచనలు పాటిస్తూ పెనుగంచి ప్రోలు మండలంలో నేరాల నియంత్రణ తగ్గుముఖం పట్టడం విశేషం.

# గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే..



**గన్నవరం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనపై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదేవిధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం గన్నవరంలో ఉండటంతో గన్నవరం మండలాన్ని తప్పనిసరిగా ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సి ఉంటుందని, మిగిలిన రెండు మండలాలను కూడా ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగా ప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశంపై తాను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేసారు. ఈ అంశంపై పునరాలోచనకు తావు లేదని నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందేనని మంత్రుల కమిటీ ని యార్లగడ్డ డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరును, ప్రకాశం బ్యారేజీ( కృష్ణా బ్యారేజీ ) ఉన్నందున ఎన్టీఆర్ జిల్లాను కృష్ణా జిల్లాగా పేర్లను మార్పు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ శాసనసభ కమిటీకి సూచించారు.

# పూర్తిగా పక్వానికి రాని ధాన్యం కోత కొయ్యొద్దు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న గోనె సంచుల నాణ్యతను కూడా ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యతలేని సంచులను రైతులకు ఇవ్వవద్దని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు జరిగిన తీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే రైతులు ధాన్యం కోసిన వెంటనే కొనుగోలు కేంద్రానికి నమూనాలు తీసుకుని వచ్చి సిబ్బందికి చూపి వాటిని విక్రయించాలని సూచించారు. ప్రతి రైతు నుండి పూర్తిస్థాయిలో ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. రైతులు కూడా కోత మిషన్ తమ ప్రాంతానికి వచ్చిందనే ఆలోచనతో పూర్తిగా పక్వానికి రాని పంటను కోయవద్దని సూచించారు. ధాన్యం పూర్తిస్థాయిలో తయారైన తరువాత మాత్రమే రైతులు యంత్రాలతో కోతకోయాలని కోరారు. తమ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి వరి కోత యంత్రం వెళ్ళిపోతుందనే భయం వద్దని, అవసరమైతే ప్రభుత్వం తరఫున యంత్రాలను పంపి తాము వరి కోతలు కోయిస్తామని ఆయన తెలిపారు. పూర్తిస్థాయిలో ధాన్యం సిద్ధం కాకుండా కోసినట్లయితే అది ఇటు రైతులకు గిట్టుబాటు ధర రాదని, అటు మిల్లర్లు కూడా నష్టపోయే ప్రమాదం ఉందని కావున రైతులు ఈ విషయాలను గమనించి పూర్తిస్థాయిలో తయారైన తర్వాత మాత్రమే వరికోతలు కోయాలని కోరారు. అలాగే రైతులు తమ ధాన్యాన్ని నేరుగా మిల్లులకు తోలి అనంతరం నమోదు కోసం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని అలా చేయవద్దని కోరారు. దీని వలన పలు ఇబ్బందులు ఉంటున్నాయన్నారు. వరి కోత కోసిన అనంతరం ధాన్యంతో రైతు సేవా కేంద్రంలో గాని గ్రామ వ్యవసాయ సహాయకుని గాని వెంటనే సంప్రదించి వారి ద్వారా మాత్రమే ధాన్యాన్ని మిల్లులకు పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ సిహెచ్.నవీన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెడనలో ఘనంగా డా.కుక్కల నాగేశ్వరరావు వర్ధంతి





పెడన, మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ దివంగత డా.కుక్కల నాగేశ్వరావు 12వ వర్ధంతిని పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన స్మారకార్థం పెడన నియోజకవర్గ యాద వులు వాట్స్ యాప్ గ్రూప్ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లో 60 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజక వర్గంలోని యాదవ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి ఏపీ మీడియా అసోసియేషన్ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలలో తారాజువ్వలాగా ఎగసిపడిన డా.కేఎన్ఆర్ అంత లోనే కనుమరుగవటం బాధ కలిగించిందన్నారు. పారిశ్రామిక వేత్తగా ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఆయన అకాల మరణం అందరికీ తీరనిలోటని చెప్పారు. అనంతరం యువజన నాయకులందరూ కలిసి వృద్ధులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో పెడనా ఈ కార్యక్రమంలో పెడననియోజకవర్గం యువజన అధ్యక్షుడు జొన్నలగడ్డ ఆంజనేయులు గూడూరు కృత్తివెన్ను మండలాల యువజన అధ్యక్షులు దండు బోయిన గణేష్ పల్లపోతు మోహన్ బోయిన బాలాజీ ఇతర నాయకులు గంగుమోలు శివన్నారాయణ పంది సురేష్ బాబు పుట్టి శ్రీనివాసరావు పుట్టి ఈశ్వర్ కోరసిక బాలు మీగడ నాగరాజు గొర్ల సింహాద్రి జొన్నలగడ్డ ఈశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ముగిసిన కార్తీక మాసం.. భక్తిశ్రద్ధలతో పోలిని సాగనంపిన భక్తులు






అవనిగడ్డ, మేజర్ న్యూస్: పవిత్ర కార్తీక మాసం ముగింపు సందర్భం గా దివిసీమలోని భక్తులు పోలి దేవతను భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగనంపారు. నెలరోజులపాటు జరిగిన దీపారాధనలు, వన సమా రాధన పూజలు, నోములు, భజనలతో శివ నామ స్మరణ తో సాగిన ఆధ్యాత్మిక వాతావరణం శుక్రవారం పోలి స్వర్గం పూజలతో శోభాయమానంగా ముగిసింది. మండల కేంద్రమైన అవనిగడ్డ తో పాటు వేకనూరు, తుంగల వారి పాలెం, దక్షిణ చిరువోలులంక, అశ్వరావు పాలెం, మోదుమూడి, పులిగడ్డ గ్రామాలలో వేకువజామునే మహిళలు, చిన్నారులు సంప్రదాయ అలంకరణలతో కృష్ణానది పుష్కర ఘాట్లు వద్ద, అందుబాటులో ఉన్న పంట కాలువలు, చెరువుల వద్ద పోలి ని స్వర్గానికి సాగనంపేందుకు ఉత్సాహంగా తరలివచ్చారు. అరటి దొన్నెలలో దీపాలను వెలిగించి ప్రవహించే నీటిలో వదిలి పోలిని స్వర్గానికి పంపుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా, కుటుంబ సౌభాగ్యానికి కారకంగా భావిస్తారని పండితులు చెప్పారు. పోలి నిమజ్జనంతో కార్తీక కార్యక్రమాలు పూర్తయినప్పటికీ, ధర్మాచరణ, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



పెనుగంచిప్రోలు, నవంబర్ 21, మేజర్ న్యూస్ : గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రజా దర్బార్‌ను ఘనంగా నిర్వ హించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్క రించడమే ఈ దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే తాతయ్య పేర్కొన్నారు. ఈ సందర్భం గా పెనుగంచిప్రోలు మండలానికి చెందిన ప్రజల నుండి మొత్తం 112 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యల ను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కార దిశగా కదిలాయి. ప్రజా సమస్యలను సాంకేతిక, ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తాతయ్య భరోసా ఇచ్చారు. అనంతరం పెనుగంచిప్రోలు గ్రామంలో కె.వి.ఆర్ జెడ్పీ.హెచ్.ఎస్ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న రేగండ్ల పావని మాక్ అసెంబ్లీకి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పావనిని శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కూటమి నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కెవిఆర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి



చల్లపల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వారు పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని కృష్ణా జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ అన్నారు. చల్లపల్లి లో దివి తాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ మందిరంలో శు క్రవారం మధ్యాహ్నం చల్లపల్లి, ఘంటసాల మండలాల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల ఎన్నికకు తాతినేని శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తుంగల మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చల్లపల్లి మండల బిజెపి అధ్యక్షునిగా విశ్వ హిందూ పరిషత్ చల్లపల్లి మండల ప్రకండ అధ్యక్షులు అడపా రవి, ఘంటసాల మండల పార్టీ అధ్యక్షుడిగా తాళ్లూరి హరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అడపా రవి, హరి ప్రసాద్ లకు శ్రీరామ్ నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారిని శ్రీరామ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి నూతన అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలకు చేరవేయడం ద్వారా బిజెపి బలోపేతానికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ సందూరి రాజేంద్రనాథ్, మోపిదేవి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, మొవ్వ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, చల్లపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిండి రేవతి, ఘంటసాల మండల మాజీ అధ్యక్షులు శివ, మంచిగంటి కిరణ్ లతో పాటు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 8 గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిపివేత

కృష్ణలంక, మేజర్ న్యూస్ : ది 22-11-25 శనివారం ఉదయం , 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు 33/11 కెవి. ఆర్టీసీ సబ్ స్టేషన్ పరి ధిలోని 11 కెవి. భ్రమరాంపురం ఫీడర్ విద్యుత్ లైన్లు మరమ్మతుల, మెయింటె నెన్స్ ఉన్నందువలన కృష్ణలంక పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేయబ డునని ఏ పి సి పి డి సి ఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సరఫరా నిలుపు ప్రదేశాలు సిటీ బస్టాండ్, కృష్ణలంక పోలీస్ స్టేషన్ రైతు బజార్, అయిత రాములు కొట్టి ఏరియా నిమ్మకాయల లక్ష్మణరావు వీధి మసీదు రోడ్డు, సతీష్ కుమార్ రోడ్డు కోత మిషన్ రోడ్డు , ఆనంద భవన్ రోడ్డు గంగానమ్మ గుడి రోడ్డు ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు ఫీడర్ రోడ్డు ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## ఐడియాథాన్‌కి శ్రీకారం చుట్టిన సీడీఎస్ఎల్

విజయవాడ మేజర్ న్యూస్ : ఆసియా లోనే తొలి లిస్టెడ్ డి పాజిటరీ, 16.7 కో ట్ల డీమ్యాట్ ఖాతా లకు విశ్వసనీయ మైన కస్టోడియన్‌గా వ్యవహరిస్తున్న సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సీడీఎస్ఎల్), కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా విద్యార్థుల కోసం వినూత్నంగా తొలి ఐడియాథాన్‌ని ఆవిష్కరించింది. ఫ్లాగ్‌షిప్ సీడీఎస్ఎల్ యాన్యువల్ రీఇమేజిన్ సింపోజియం 3వ ఎడిషన్ కింద రీఇమేజిన్ ఐడియాథాన్‌కి శ్రీకారం చుట్టింది. మార్కెట్లను మరింత సమ్మిళితత్వమైన విగా, మరింత మంది ఇన్వెస్టర్లు పాలుపంచుకునే విధంగా మార్చే దిశగా భారతీయులు నేర్చుకునే, ఇన్వెస్ట్ చేసే, వృద్ధిలోకి వచ్చే ప్రక్రియను సరికొ త్తగా తీర్చిదిద్దే సొల్యూషన్స్‌ని రూపొందించడంలో ప్రతిభావంతులైన యువ తను భాగస్వాములను చేయడమనేది ఐడియాథాన్ లక్ష్యం. సెబీ, ఆర్‌బీఐ లాంటి నియంత్రణ సంస్థలు చేపట్టిన చర్యలకు కొనసాగింపుగా, ఆర్థిక రంగ పరిధిలోకి మరింత మందిని తీసుకురావడానికి సంబంధించి తమ ఆలోచనా ధోరణులను పంచుకునేలా యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించే ప్రయత్నాల్లో సీడీఎస్ఎల్ కూడా భాగస్వామిగా మారింది.

## నరేష్‌ను సత్కరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



పామర్రు మేజర్ న్యూస్: విజయవాడ రోడ్డులో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదుట ఉన్న డ్రైనేజీ సమస్యను పరి ష్కరించేందుకు సహక రించిన జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ను ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి తమ సమస్య పరిష్కారంపై నిర్లక్ష్య వహించగా చొరవచూపి తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినందుకు నరేష్ ను అభినందించి సత్కరించారు. కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్, పామర్రు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఖమ్మంపాడు పిఏసిఎస్ సభ్యులైన చిమట మురళి కృష్ణ అనే రైతు మూడు నెలల క్రితం ప్రమాదవ శాత్తు మృతి చెందారు. మృతుడి భార్య చిమట నాగ కళ్యాణికు క్రాప్ లోన్ జనతా ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు పిఎసిఎస్ అధ్యక్షులు చిల్లపల్లి కృష్ణ చేతుల మీదగా చెక్కు అందించినట్లు పిఏసిఎస్ కార్యదర్శి కోటా కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు, కంభంపాడు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్ ఆజాద్, సూపర్వైజర్ యేసోబు, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: మండలం చైతన్య నగర్ తండా గ్రామానికి చెందిన బాణావతు కోటమ్మ (70) గురువారం కిడ్నీ వ్యాధితో మృతి చెందగా శు క్రవారం ప్రభుత్వ ఆర్థిక సహాయం కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల రూపాయలను వీఆర్ ఓ గూండ్రు గోపాలరావు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పానెం ఆనందరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ బాబు,వసుంధర రావు, రవి, ఎన్టీఆర్ జిల్లా గిరిజన నాయకులు కుమార్ నాయక్, రామోజీ నాయక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## భూకబ్జాదారులు నుంచి నా భూమిని కాపాడండి

**సిఐ రమేష్ బాబు పై చర్యలు తీసుకోవాలి : బాదితుడు వంకదార చిన్న చిన్నప్ప**

**విజయవాడ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామం సర్వే నంబర్ 112/సి1లో గల 5 ఎకరాల తన భూమి కుమ్మరి దస్తగిరి అనే ఆర్ ఎంపి డాక్టర్ కబ్జా చేసి తనపైనే అక్రమ కేసులు బనాయించి చంపుతామని బెదిరిస్తున్నాడని వంకదార చిన్న చిన్నప్ప వాపోయారు. శుక్రవారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారసత్వంగా వస్తున్న భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో కుమ్మరి దస్తగిరి తన భూమి పై కన్ను వేసి రాజకీయ నాయకులు అండదండలతో కబ్జాకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ నేపథ్యంలో న్యాయం కోసం కోర్టును ఆశ్రయించగా 2020లో తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పును అమలు చేసి తమ భూమిని అప్పగించాలని స్థానిక పోలీసులను కోరగా స్థానిక సిఐ మద్దినేని రమేష్ బాబు కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ తనను కులం పేరుతో దూషిస్తూ తప్పుడు కేసులు బనాయించారని వాపోయారు. ఉన్నతాధికారులు తనపై దయతలచి భూమిని తమకు స్వాధీనం చేసి నాకు నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

## స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**మొవ్వ మేజర్ న్యూస్ :** క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, ఎం ఆర్ సి (మండల రిసోర్స్ కోఆర్డినేటర్స్) సహకరించాలని గుడివాడ డి.ఎల్.పి.ఓ. (ఉయ్యూరు ఇంచార్జ్) జి. సంపత్ కుమారి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్, ఎమ్మార్సీలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడం పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రీన్ అంబాసిడర్స్, మండల రిసోర్స్ కోఆర్డినేటర్స్, గ్రీన్ గార్డులకు మొవ్వ చెత్త నుండి సంపద సేకరణ కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విభజన లాంటి అంశాలపై డెమో తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, గ్రేడ్ వన్ కార్యదర్శులు ఈడే వీర హనుమాన్ గౌడ్ (కూచిపూడి), కల్లేపల్లి వెంకట సోమేశ్వరరావు (మొవ్వ) పాల్గొని సూచనలు ఇచ్చారు. అంతకు ముందుగా డిఎల్పిఓ సంపత్ కుమారి మొవ్వ పంచాయతీ కార్యాలయంను పరిశీలించి ఇంటి పన్ను వసూలు పై ఆరాతీసి వసూలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అలాగేపచ్చదనం పరిశుభ్రతపై దృష్టి సారించాలని, కూచిపూడి నుంచి మొవ్వ వచ్చే రహదారిలో హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియంహైస్కూలు ఎదురుగా డంపింగ్ యార్డ్ లాగా కొనసాగుతున్న చెత్తను తొలగించడానికి చర్యలు చేపట్టాలని కార్యదర్శి కె వి సోమేశ్వరరావుకు సూచించారు.

## శ్రీరాంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండలంలోని శ్రీరామపురం గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రమును తహసీల్దారు జె. సుశీలదేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రైతులతో మాట్లాడుతూ, 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతులుకు డబ్బు జమా అవుతుందని, రైతులు అందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించ వలసినదిగా రైతులకు అవగాహన కలిగించి యున్నారు. రైతులు తమ ట్రాక్టర్లు కు జి.పి.ఎస్ అమర్చుకొని వడ్లు సకాలంలో మిల్లులు తరలించుటకు రెడీగా ఉంచుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య,,వి.ఆర్.ఓ రాజేష్ వి.ఏ.ఏ. సంపత్ రైతులు, ననాయకులు పాల్గొన్నారు.

# మనువాదుల పెత్తనాన్ని ఖండిస్తున్నాం





**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శుక్రవారం భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయి మీద దాడి చేసిన సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై కఠినమైన చట్టపర చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోకన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నుండి ముఖ్య నాయకత్వం పాల్గొనగా ఆ ధర్నాకు మానికొండ శ్రీధర్ మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా అఖిలభారత కాంగ్రెస్ జాతీయ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, దళిత ముస్లిం ఏక్తా వ్యవస్థాపకులు సంజయ్ కామ్వాల్, మాజీ జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ సునీల్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్రనాయక్ తెలంగాణ నుండి ఆల్ ఇండియా ముస్లిం రిజర్వేషన్ మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్రనాయక్, పోరాట సమితి వ్యవస్థాపకులు షేక్ ఇస్లాముద్దీన్, తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపకులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ నరసింహారావు మాదిగ, ఆల్ ఇండియా మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షులు డాక్టర్ చాగంటి రాములు మాదిగ, ఆంధ్రప్రదేశ్ నుండి కొమ్మూరి గరటయ్య మాదిగ,ఏటుకూరి విజయ్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, లంక బుజ్జి మాదిగ, శ్రీరాములు మాదిగ, లాయర్ ఫెడరేషన్ అధ్యక్షులు చిలుకూరి నాగరాజు మదిగ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి అన్ని జలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి రాజేంద్రపాల్ గౌతమ్ మాట్లాడుతూ దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఈ సంఘటనపై కేంద్ర ప్రభుత్వం యావత్ భారత సజ్జనానికి క్షమాపణ చెప్పి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ ఇది సనాతన మనువాది దాడిగా భావిస్తున్నాం మనవాది రాకేష్ కిషోర్ ఈరోజు వరకు స్వేచ్ఛగా తిరగటానికి ప్రభుత్వమే అండగా ఉంది అని చెప్పడానికి ఇప్పటివరకు అతనిపై ఎటువంటి చర్య తీసుకోపోవడమేనని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చింది దగ్గర నుండి దేశంలోనే అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ దళితులపై, ఆదివాసీలపై, మైనార్టీలపై, ముస్లింల పైన దాడులు చేసి మనువాదుల పెత్తనాన్ని ఖండిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు.

## రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : ఆర్డీఓ హేలాషారోన్

**మొవ్వ మేజర్ న్యూస్ :** ఈ ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యాన్ని కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అలాగే రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ఉయ్యూరు ఆర్.డి.ఓ బి.ఎస్. హేలాషారోన్ ఆదేశించారు. ఆమె శుక్రవారం మధ్యాహ్నం మొవ్వ మండలంలోని భట్లపెనుమర్రు, మొవ్వ రైతు సేవా కేంద్రాలను పరిశీలించగా, పెడసనగల్లు ధాన్యం కొనుగోలు కేంద్రం వివరాలను సిబ్బంది ద్వారా సేకరించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బంది ద్వారా సంచుల వివరాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సరఫరా చేసిన లోడ్ వివరాలు, ప్రస్తుతం పంపవలసిన లోడ్ వివరాలు సంబంధిత సిబ్బంది ద్వారా పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి పలు సూచనలు ఇచ్చారు. ఇదే సమయంలో ప్రాంతాల రైతులు ఆర్డిఓను కలిసి ధాన్యం అమ్మకాల విషయంలో తాము పడుతున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తెచ్చినట్లు సమాచారం. వాహనాల కొరతపై సిబ్బంది ఆమె డిస్టిక్ తీసుకురాగా వాహనాలు ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు సిబ్బంది వెల్లడించారు.



ఈమెతోపాటు మండల తహశీల్దార్ కే. మస్తాన్, మండల వ్యవసాయశాఖాధికారి బి. సురేష్ బాబు నాయక్, డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్. రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంకు సహకారంతో సోలార్ ప్యానెల్స్ ప్రారంభం



**జగ్గయ్యపేట, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలో గౌరవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (కేడీసీసీ బ్యాంకు) ఆర్థిక సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తూ, గ్రామీణ ప్రజలకు తక్కువ ఖర్చుతో నిరంతర విద్యుత్ సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ముందుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విచ్చేసి, రిబ్బన్ కటింగ్ చేసి సోలార్ ప్యానెల్స్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర శక్తి విస్తరణ ద్వారా రైతులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు భారీగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామంలో ఇలాంటి హరిత శక్తి ప్రాజెక్టులను అమలు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నెట్టెం శ్రీరఘురామ్ సహకార బ్యాంకింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల గడపకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా సౌర విద్యుత్ రంగంలో గ్రామీణ గృహాలకు మద్దతుగా కేడీసీసీ బ్యాంక్ ద్వారా నిధులు సమకూర్చడం అభినందనీయమని ప్రశంసించారు. గౌరవరం సొసైటీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు మాట్లాడుతూ, సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ చర్యల వల్ల గౌరవరం గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. గౌరవరం గ్రామానికి చెందిన కరణం శ్రీనివాసరావు, కట్ట గోపీ నివాసాలపై ట్రూజోన్ సోలార్ / సన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ద్వారా, కేబీసీ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ కట్టా బుచ్చిబాబు ఆధ్వర్యంలో నాణ్యమైన ప్రమాణాలతో సోలార్ ప్యానెల్స్‌ను విజయవంతంగా అమర్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ సహకారంతో గౌరవరం గ్రామ సొసైటీ తరఫున రైతు నేస్తం కింద ఇద్దరు రైతులకు, కౌలు రైతుల కింద మరో ఇద్దరికి, 3 డ్వాక్రా సంఘాలకు మొత్తం రూ.68 లక్షల రుణాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, కేడీసీసీ బ్యాంక్ జనరల్ మేనేజర్ నన్నపనేని రంగబాబు, సాధినీడి శేషగిరి, బండిపాలెం గ్రామ సొసైటీ చైర్మన్ బొల్లినీడి అప్పారావు, మల్కాపురం సొసైటీ చైర్మన్ ఘనపనేని పిచ్చయ్య, జగ్గయ్యపేట కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రమేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా లక్ష్యం



**అమలుకు సిద్ధంగా 100 రోజుల ప్రణాళిక**

**కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంతంలో ప్రత్యేక రక్షణ చర్యలు**

**తమిళనాడు, కేరళల్లో విజయవంతమైన రీఫ్ కల్చర్, కోస్టల్ టూరిజంపై అధ్యయనం**

**స్పీడ్ బోట్, స్కూబా డైవింగ్ లో మత్స్యకార యువతకు శిక్షణ**

**డిసెంబర్ లో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మన మత్స్యకారుల సందర్శనకు ఏర్పాట్లు**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. తీరాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లా మత్స్యకార సోదరులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు రోడ్ మ్యాప్ తుది దశకు చేరింది. తీర ప్రాంతంలో అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించే చర్యలతోపాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కల్పనపైనా దృష్టి సారించాం. విశాఖ సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మత్స్య శాఖ సూచనల మేరకు రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు రూ.2 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నాం. 100 రోజుల ప్రణాళక అమలులో భాగంగా మత్స్య సంపద పెంపొందించడం, వేట నైపుణ్యాన్ని పెంచడం, ప్రత్యేక రీఫ్ ల ఏర్పాటు, ప్రత్యామ్నయ ఆదాయ వనరుల సృష్టి తదితర అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నాం. మన మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీసుకువెళ్లి అక్కడ విజయవంతమైన కృత్రిమ రీఫ్ కల్చర్, కోస్టల్ టూరిజం యూనిట్ల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నాం.

**సముద్రంలోకి చేప పిల్లల విడుదల**

సంప్రదాయ వేట ఆధారంగా జీవనం సాగించే మత్స్యకార సోదరులు కాకినాడలో జరిగిన సమావేశంలో మత్స్య సంపద తగ్గిపోవడం వల్ల ఇబ్బందులుపడుతున్న విషయాన్ని తెలియచేసారు. ఈ సమస్య పరిష్కారంపై దృష్టి సారించాం. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సముద్రంలో చేపల సంఖ్యను పెంపొందించే చర్యల్లో భాగంగా ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంతాల్లో 50 వేల పండుగప్ప పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టాం. భవిష్యత్తులో ఉప్పు నీటిలో పెరిగే టైగర్ రొయ్య పిల్లలను కూడా తీర ప్రాంతాల్లో విడిచిపెట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు మత్స్యశాఖ సహకారంతో చర్యలు చేపడుతున్నాం.

**డీప్ సీ ఫిషింగ్‌కు అనుమతి**

తీర ప్రాంత మత్స్యకారులు ఇప్పటి వరకు 12 నాటికల్ మైళ్ల దూరం వరకు మాత్రమే వేటాడే అవకాశం ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ పరిధిని 200 నాటికల్ మైళ్ల వరకు విస్తరించింది. డీప్ సీ ఫిషింగ్ ద్వారా మత్స్యకార సోదరులు మంచి ధర లభించే టూనా చేపలను పట్టుకునేందుకు వీలు కలుగుతుంది.

**కోనపాపపేటలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం**

ఉప్పాడ తీర ప్రాంత అభివృద్ధికి చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా కోస్టల్ రీజైలెన్స్ స్కీమ్ కింద కోనపాపపేటకు రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో తుపాను లాంటి విపత్తుల నుంచి తీర ప్రాంత గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించేందుకు వీలుగా మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నాం. ఈ కమ్యూనిటీ హాళ్లలో ఆర్.ఒ.వాటర్ ప్లాంట్లు, చేపలు ఎండబెట్టుకునేందుకు వీలుగా మూడు ఫిష్ డ్రైయింగ్ ఫ్లాట్ ఫామ్స్ నిర్మించనున్నాం. వేటకు వెళ్లిన మత్స్యకారులను సముద్రంలో ట్రాక్ చేసేందుకు వీలుగా జీపీఎస్ సిస్టం, మత్స్య సంపదను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు ఏర్పాటు చేయబోతున్నాం.

**తీర ప్రాంతంలో టూరిజం హాట్ స్పాట్లు**

తీర ప్రాంత మత్స్యకారులకు వేటతోపాటు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుల పైనా దృష్టి సారించాం. మత్స్యకారుల్లోని అద్భుతమైన ఈత సామర్థ్యాన్ని వినియోగించుకుంటూ కేరళ తరహాలో తీర ప్రాంత పర్యటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిం చాం. స్పీడ్ బోటింగ్, స్కూబా డైవింగ్ తదితర జల క్రీడల్లో మత్స్య కార యువతకు శిక్షణ ఇప్పించడం ద్వారా మన రాష్ట్ర తీర ప్రాంతాలను టూరిజం హాట్ స్పాట్లుగా తీర్చిదిద్ద నున్నాం. అందుకోసం కాకినాడ తీర ప్రాంతం నుంచి కొంత మంది మత్స్యకారులను కేరళ తీసుకువెళ్లి అక్కడ మత్స్యకారులు నిర్వహిస్తున్న ఎకో టూరిజం స్పాట్ల వద్ద శిక్షణ ఇవ్వనున్నాం. చెన్నై హార్బర్ సమీపంలోని తిరువ త్రియుర్ కుప్పం తీరంతో విజయవంతంగా నిర్వహిస్తున్న కృత్రిమ రీఫ్ కల్చర్ సందర్శనకు కూడా ఏర్పాట్లు చేస్తున్నాం. 1500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో టన్ను సామర్థ్యం ఉన్న కృత్రిమ రీఫ్ లు సముద్రంలో ఉంచడం ద్వారా 300 రకాల సముద్ర జీవులను ఆకర్షించవచ్చు. అందులో కనీసం 50 రకాలు వాణి జ్య విలువ కలిగిన చేపలు ఉంటాయి. ఈ కల్చర్ ద్వారా రెండేళ్ల కాలంలో మత్స్యకారులకు రెండు కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. డిసెంబర్ రెండో వారంలో ఉప్పాడ,కాకినాడ తీర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాల సందర్శనకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం. మత్స్యకార దినోత్సవ వేళ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు కట్టుబడి ఉన్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## సర్వ మతాల సారాంశం ఒక్కటే : మత పెద్ద షేక్ సుభాని





**పామర్రు మేజర్ న్యూస్ :** సర్వ మతాల సారాంశం ఒక్కటే సమాజంలోని సాటి వార్ని ప్రేమించటం, సహాయం చేయటం అని ప్రముఖ ముస్లిం మత పెద్ద, ఖురాన్ బోధనాంసాల తెలుగు అనువాద ప్రవచన కర్త, గోదావరి జిల్లా నల్లజర్ల మసీద్ ఇమామ్ జనాబ్ షేక్ సుభాని వెల్లడించారు. పామర్రులోని గుడివాడ రోడ్‌లో గల మసీదులో శుక్రవారం ఆయన ఖురాన్‌లోని సమతా భావాల్ని విశ్లేసిస్తూ తెలుగులో ప్రవచించారు. ఒకరిపై మరొకరు ఆధిపత్యం చూపరాదని, జీవనవిధానంలో ఆటంకాలు సృష్టించరాదని వివరించారు. సృష్టికర్త పైనుంచి అన్నీ గమని స్తూనే ఫలితాలు ఇస్తారనారు. సౌది లో ఇటీవల బస్ ప్రమాదంలో మృతి చెందిన తెలుగు కుటుంబాల వారికి ఈ సందర్భంగా సంతాపం వ్యక్తం చేశారు. నమాజ్ అనంతరం అక్కడకు విచ్చేసిన హిందూ సోదరులకు పవిత్ర ఖురాన్ గ్రంధాలను బహుకరించారు.

## నూతనంగా నిర్మిస్తున్న రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే..

**● రోడ్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్లను నిలువరించండి**

**రోడ్డుపక్క ఆక్రమణలు తొలగించండి : జిల్లా కలెక్టర్ బాలాజీ**





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని చోరగుడి గ్రామంలో నా బార్డు నిధులతో నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. పమిడిముక్కల మండలం చోరగుడి నుండి మొవ్వ మండలం గూడపాడు వరకు 2.05 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రోడ్డును అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అధికారులను, రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు రైతులతో మాట్లాడి ఈ రోడ్డుపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు తిరుగకుండా చూడాలని గ్రామ పంచాయతీకి విజ్ఞప్తి చేశారు. దమ్ము చక్రాల డాక్టర్లు ఈ రోడ్డుపై తిరిగితే వారికి జరిమానా విధించాలని ఆయన సూచించారు. అలాగే రోడ్డు వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ తో పాటు పంచాయతీరాజ్ ఎస్ఇ రమణారావు, డిఇఇ మోజస్, ఏఇ భగవాన్, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణకుమారి, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసిల్దార్ సిహెచ్.నవీన్ కుమార్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమస్యలు సత్వర పరిష్కారమే ప్రజా దర్బార్

**ఎమ్మెల్యే కాగిత సూచన**



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని తమ ప్రాంత, సొంత సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు.ఈ మేరకు తమ పార్టీ కార్యాలయం లో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించి ముఖ్యంగా గ్రామాల్లో వీధిలైట్లు, శానిటేషన్, నీటి సమస్య, రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో వినతులు చేశారన్నారు. వాటిని పరిశీలించి, పరిష్కరించ గల అర్జీల పై నిర్లక్ష్యం చేయకుండా, శ్రద్ధ వహించాలని సంబంధించిన శాఖ అధికారులకు సూచించారు.విద్యుత్ వీధి దీపాలు, పారిశుద్ధ్యము, నీటి వసతి, తదితర సమస్యల పై అనునిత్యం పర్యవేక్షణ లోపం రానీయకుండా పరిష్కారం చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. రైతుల భూ సమస్యలపై వచ్చిన అర్జీల పట్ల ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా వి.ఆర్.ఏ., వీఆర్వో స్థాయి నుంచి తహసిల్దార్ వరకు అందరూ వేగవంతంగా పరిష్కరించే జవాబుదారితనంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వత్సవాయి, నవంబర్ 21, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గ్రామానికి చెందిన వ్యక్తులకు ఆరోగ్యపరంగా ఆర్థిక ఇబ్బందుల్లో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులకు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్(చిన్నా) ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు ఎంపిపి కొలుసు తిరపతిరావువురమాదేవి, వైస్సార్సీపీ మాజీ మండలపార్టీ అధ్యక్షులు గాదెల రామారావు, చింతల ఏడుకొండలు, చంద్రగిరి శ్రీను, చింతల వెంకటేశ్వర్లు,గరుడాచలం, సాలి లింగం,షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## భాషా సంస్కృతుల పరిరక్షణకు కృష్ణారావు కృషి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : భాషా సంస్కృతుల పరిరక్షణకు కృష్ణారావు కృషి అనితర సాధ్యం అని శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి ఘంటసాల మండలం చిలకలపూడి గ్రామ నాయకులతో కలిసి చైర్మన్ భాను, కోసూరు డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిలకలపూడి నుంచి విచ్చేసిన గ్రామ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొణతం శ్రీనివాస్, కర్రా చిన్న నరసింహారావు, నాయకులు కొణతం రాంబాబు, హరిబాబు, ధర్మారావు, శ్రీనివాసరావు, వీర్ల జనార్దనరావు, శ్రీనివాసరావు, కొణతం నాగేశ్వరరావు, అంజిబాబు, వీరంకి బాలకృష్ణ, కొణతం వాసుబాబు, కొణతం అంజిబాబు, కుక్కల వెంకటకృష్ణ, కొణతం వెంకట శ్రీనివాసరావు నివాళులు అర్పించారు.

## బ్రహ్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



పెదపారుపూడి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామానికి చెందిన మట్టా బ్రహ్మయ్య మరణించగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు సురపనేని వెంకట సత్యనారాయణల సూచన మేరకు రాసూరి ప్రభుదాస్ 5వేల రూపాయలను సమకూర్చగా స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు కూచిపూడి వెంకటసుబ్బారావు కుటుంబ సభ్యులకు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుదాసుతో పాటు విజయబాబు పాల్గొన్నారు.

## ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం



గుడ్లవల్లేరు నవంబరు 21 మేజర్ న్యూస్ : కార్తీకమాసాన్ని సాగనంపుతూ జరిగే పోలి స్వర్గ మహోత్సవం గుడ్లవల్లేరులో కనుల పండువగా జరిగింది. వేకువజామునే భక్తి ప్రపత్తులతో మహిళా భక్తులు అభ్యంగన స్నానాలు ఆచరించి, కార్తీక పూజల్లో నిమగ్న మయ్యారు. 'ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీ పం' అంటూ మహిళలు స్థానిక రామాలయం, వార్పురోడ్డులోని పుల్లేటి కాల్వలో కార్తీక దీపాలను వదిలి, కార్తీకమాసాన్ని సాగనంపారు. వణుకు పుట్టే చలిలో జరిగిన ఈ మహోత్సవానికి అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరై, వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు.

## నేడు గుడ్లవల్లేరు, చంద్రాలలో విద్యుత్ సరఫరా వుండదు

గుడ్లవల్లేరు నవంబరు 21 మేజర్ న్యూస్: నవంబరు 22 శనివారం ఉదయం 8.00 గంటల నుండి 12.00. గంటల వరకు గుడ్లవల్లేరు మండల పరిధిలో గల గుడ్లవల్లేరు,, చంద్రాల గ్రామాలలో విద్యుత్ లైన్ మైంటెనెన్స్/మరమ్మతుల, లైన్ కు దగ్గరగా ఉన్న చెట్లు తొలగించే పనులు నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.కనుక వినియోగదారులందరు గమనించి సహకరించవలసిందిగా జి.బి. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గుడివాడ కోరారు.

# వాతావరణం గమనించి వరి కోతలు కోయాలి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో వరి పండించిన రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వాతావరణ పరిస్థితి గమనించి ప్రస్తుతం రోడ్లపై, ఖాళీ స్థలాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని, వరి కోత యంత్రాలతో కోసే ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించి టార్పాలిన్లు సమకూర్చుకోవాలని సూచించారు. నియోజకవ ర్గంలో ప్రభుత్వం మొత్తం 540 టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం విక్రయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపటంతో పాటు, తాజాగా రైతుల ధాన్యం విక్రయాలకు వాట్సాప్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ నెంబర్ 73373 59375 నెంబరుకు వాట్సాప్ ద్వారా హాయ్ చెబితే, సేవల వినియోగం పట్ల మార్గదర్శకం చేస్తుందని వివరించారు. ఈ విధానంలో రైతులు తమకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని అమ్మవచ్చని తెలిపారు నియోజకవర్గంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, కోడూరు మండలాల్లో ఇప్పటికే రూ.8.98 కోట్లు విలువైన 3798.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.8.15 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో 725.04 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.కోటి 48 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఘంటసాల మండలంలో 1942.56 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.నాలుగు కోట్ల 17లక్షలు చెల్లించినట్లు తెలిపారు. మోపిదేవి మండలంలో 1056.56 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.రెండు కోట్ల 33లక్షలు చెల్లించినట్లు చెప్పారు. కోడూరు మండలంలో 74.64 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.17లక్షలు చెల్లించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతుల కోసం ఆయా కేంద్రాల పరిధిలో ఉత్పత్తి అయిన ధాన్యం పరిమాణానికి అనుగుణంగా 5వేల నుంచి ఏడు వేల వరకూ గోనె సంచులను అధికారులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రైతుల కోసం జీపీఎస్ చేసిన ట్రాక్టర్లు 274 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో 120 ట్రాక్టర్లు, ఘంటసాల మండలంలో 122 ట్రాక్టర్లు, మోపిదేవి మండలంలో ఇరవై ట్రాక్టర్లు, కోడూరు మండలంలో పది ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు.

# మోడల్ గ్రామంగా అవనిగడ్డ



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అవనిగడ్డ గ్రామాన్ని పరిశుభ్రత పచ్చదనం తో కూడిన మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో ఎం మరియా కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక నైపుణ్య శిక్షణ కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎస్ఐఆర్డి ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కోసం చేపట్టిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.గ్రామాన్ని ఆదర్శ పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. శిక్షణలో భాగంగా బృందాలు అవనిగడ్డ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. రోడ్లు శుభ్రం చేయడం, గ్రామంలో పేరుకుపోయిన చెత్తకుప్పల తొలగింపు, చెత్త సేకరణ పద్ధతులను ప్రాయోగికంగా చూపిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అవనిగడ్డను పరిశుభ్రత, పచ్చదనంతో కూడిన మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయడమే ఈరోజు శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇక్కడ సాధించిన ఫలితాలతో మండలంలోని మిగిలిన గ్రామాలు కూడా పరిశుభ్ర గ్రామాలుగా మారేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్ సూచనలు, సమస్యలను తెలుసుకుని, పారిశుద్ధ్య కార్మికులకు ఉన్న హక్కులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రక్షణ చర్యలను వారికి వివరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రుముచ్చు ఉమా డిప్యూటీ ఎంపీడీవో బి. చంద్రశేఖర్, జిల్లా లింక్ ఆఫీసర్ కే. శ్రీనివాసరావు, శ్రీవాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని రైతులు వినియోగించుకోవాలి





గుడ్లవల్లేరు నవంబరు 21 మేజర్ న్యూస్: ఖరీఫ్లో రైతన్న చేతికొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం జిల్లాలో 312కొనుగోలు కేంద్రాల్ని తెరిచారు. గ్రేడ్ – ఎ రకం ధాన్యం రూ.2,389(వంద కేజీలు), 75కిలోలు రూ.1,792 అయితే... కామన్ రకం రూ.2,369(వంద కేజీలు), 75కిలోలు రూ.1,777 చొప్పున కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులకు జిల్లా వ్యవసాయాధికారి ఎన్.పద్మావతి ఈ విధంగా సూచనలను ఇచ్చారు.

**నాణ్యతా ప్రమాణాలతోనే...**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ పంటకు మద్దతు ధర పొందాలంటే రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించాలి. నాణ్యతా ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వము వారు అనుమతించిన గరిష్ట శాతాన్ని బట్టే మద్దతు ధరను కొనుగోలు సిబ్బంది నిర్ణయిస్తారు. గ్రేడ్ – ఏకు అయినా... కామన్ రకం ధాన్యానికి అయినా వ్యర్థ పదార్థాలు, మట్టి రాళ్లు, పెళ్లలు వంటివి ఒక శాతం, చెత్త, తాలు వంటివి ఒక శాతం, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం వంటివి 5శాతం, పరిపక్వము కాని ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు 30శాతం, తేమ లేక నిమ్ము 17శాతం, ఎ–గ్రేడు రకం కొనుగోలులో తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు లేక కేళీలు 6శాతం, చెడిపోయిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యపు గింజలు 4శాతం మించరాదు.

**ధాన్యం తోలకాలకు ఖర్చులు..**

గోనె సంచులు, కూలీలు, రవాణా చార్జీలకు కూడా ప్రభుత్వం ఖర్చులు ఇస్తోంది. గోనె సంచులు వినియోగానికి ఒక సంచికి (40కేజీలు)కు రూ.4.74, లేబర్ (హమాలీ) చార్జీలు క్వింటాలుకు రూ.22, రవాణా చార్జీలు మాత్రం జిల్లా వారీగా నిర్ణయించిన రేట్ల ప్రకారం ఇవ్వనున్నారు. ధాన్యం కొనుగోలులో కావలసిన సమాచారం కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ : 1967, జిల్లా కంట్రోల్ రూం నెంబర్ : 82476 93551కు ఫోను చేసి సంప్రదించవచ్చునని జేడీఏ పద్మావతి వివరించారు.



## చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకునే అవకాశం

గుడ్లవల్లేరు నవంబరు 21 మేజర్ న్యూస్: ప్రభుత్వమే చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకునే అవకాశం కల్పిస్తుందని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పద్మావతి అన్నారు. మండలంలోని కవుతరం సీతపేట అంగన్వాడి కేంద్రం వద్ద దత్తతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమైతే దత్తత మరో మార్గమని వివరించారు. చట్ట విరుద్ధంగా దత్తత తీసుకొని పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్టబద్ధంగా దత్తత తీసుకుని సంతోషంగా పిల్లలను పెంచుకోవచ్చని అన్నారు. 6 అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎడి నసీరునిసా, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పిఎం చాముండేశ్వరి, జె ఎన్ వి కుమారి, ఆయాలు పాల్గొన్నారు.

# చింతలమడలో వివాదాస్పద చెరువు పరిశీలించిన అధికారులు



**రైతులకు నష్టంచేసే చెరువును తొలగించాలని రైతుల డిమాండ్**

**అధికారులు అనుమతిస్తే తామే చెరువు కట్టలు తొలగిస్తామని స్పష్టంచేసిన రైతులు**

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం చింతలమడలో వివాదాస్పద చెరువును శుక్రవారం తహసీల్దార్ డి.వనజాక్షి, డ్రైనేజీశాఖ డీఈ బాబూనాయక్, ఏఈ చిరంజీవిలు సందర్శించారు. డ్రైనేజీ పోరంబోకును ఆక్రమించుకుని చుట్టుప్రక్కల వ్యవసాయ భూములకు ఇబ్బందులు కలిగేలా చెరువు తవ్వకంపై రైతులు పలుమార్లు కలెక్టరేట్కు వెళ్లి ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు శుక్రవారం చెరువును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు పెద్ద, మాజీ డీసీ ఛైర్మన్ వీరమాచనేని భవానీప్రసాద్, రైతులు మాట్లాడుతూ, రైతుల అభిప్రాయాలను అధికారులు పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాల్సిందిగా కోరారు. డ్రైనేజీపై ఆధారపడి చింతలమడ, దాలిపర్రు, ఘంటసాల, బిరుదుగడ్డ, దేవరకోట రైతులు సాగు చేస్తున్నారనీ, మురుగుకాల్వల్లో నీటిని ఇంజన్లతో తోడుకుని చేలకు నీటిని పెట్టుకుంటారని తెలిపారు. డ్రైనేజీ భూముల్లో చెరువు తవ్వి, కట్టలు పోసుకున్నారని చెప్పారు. వ్యవసాయం చేసుకుంటే తమకు ఎలాంటి ఇబ్బందిలేదనీ, చెరువుసాగుకు అనుమతిస్తే రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనీ, పంటచేలకు ఆధారమైన నీరు ఉప్పునీటిగా మారి తమకు వ్యవసాయం ఇబ్బందిగా మారుతుందని చెప్పారు. రైతులే చెరువు కట్టలు తొలగించుకుంటారా అని తహసీల్దార్ ప్రశ్నించగా, అధికారులు అనుమతిస్తే రైతులమే ఖర్చులు పెట్టుకుని యంత్రసహాయంతో చెరువు కట్టలు తొలగిస్తామని రైతులు స్పష్టంచేశారు. డ్రైనేజీ అధికారులు పోలీసు బందోబస్తు కోసం ఎస్ఐకి లెటరు పంపితే చెరువు కట్టల తొలగింపు చర్యల్లో రెవెన్యూ అధికారులు మద్దతుగా వచ్చి నిలబడతామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తూము శ్రీనివాసరావు, రైతులు గొర్రెపాటి సురేష్, గొల్లపూడి పూర్ణచంద్రరావు, సూదాని వెంకటేశ్వరరావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



## క్లీన్ గ్రీన్ విలేజ్ పై హరిత రాయబారులకు శిక్షణ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు గ్రామంలో ఒకరోజు హరిత రాయబార్లకు శిక్షణ కార్యక్రమానికి సంబంధించి క్లీన్ గ్రీన్ విలేజ్లో భాగంగా ఒకరోజు హరిత రాయబార్లకు శిక్షణ కార్యక్రమానికి సంబంధించి జిల్లా వనరుల కేంద్రం డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అయిన కేఎస్ఎస్ అన్నపూర్ణ దేవి గ్రామంలో జరుగుచున్న శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, నిర్వాహకులు మురాల నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని ఆదిత్య డిగ్రీ కాలేజీలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలోని అన్ని కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, ఉపన్యాస, పోటీలు నిర్వహించారు. వారోత్సవాలు ముగింపులో భాగంగా ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకము యొక్క ప్రాముఖ్యతను తన పదునైన భావాజాలంతో విద్యార్థులకు చక్కగా వివరణ ఇచ్చారు. పుస్తక పఠనం వలన కుటుంబ విలువలు మెరుగవుతాయని సమాజంలో బాధ్యతమైన పౌరులుగా విద్యార్థులు మారగలరని, ప్రతి విద్యార్థికి నైతిక విలువలు మెండుగా ఉంటాయని అన్నారు. ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వి.నరసింహారావు మాట్లాడుతూ "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గాని ఒక మంచి పుస్తకం కొనుక్కోమని" ఆనాటి వీరేశలింగం మాటలు గుర్తు చేశారు. అలాగే విద్యార్థులు మంచి భావాలను ఏర్పరచుకొని సమాజంలో గౌరవమైన పౌరులుగా మెలగాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ. బాపూజీ మాట్లాడుతూ గ్రంథాలయంలో గ్రంథ పఠనం అనేది విద్యార్థులకు క్రమశిక్షణ, విధేయత, విలువలు రూపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. కిషోర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ రెడ్డి అభినందించారు.



## సమస్యలపై దృష్టి పెట్టాలి

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పలువురు ఉద్యోగుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల సమస్యలను అంకింత పరిష్కారంపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. నిర్వహించిన గ్రీవెన్స్ లోని అర్జీలను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని చెబుతూ, వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మూడో వార్డుకు చెందిన పామర్తి వెంకటేశ్వరరావు కు 79,687 వేల రూపాయలు, 46వ వార్డుకు చెందిన పామర్తి రాధిక కు 55,884 వేల రూపాయలు,తాత అంజయ్య కు 20,000 వేల రూపాయలు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం సిడిబి అగ్రహారంలో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు శుక్రవారం గొర్రెపాటి గోపీచంద్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ,పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి వైద్య చికిత్స కోసం మచిలీపట్నం నియోజకవర్గంలో మంత్రి కొల్లు రవీంద్ర చేసే కృషి ఎనలేనిది అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సారధ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అప్లై చేసుకున్న వెంటనే పేదవారు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని మంత్రి కొల్లు రవీంద్ర ఎంతో చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదవారికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందించడం జరుగుతోంది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎప్పుడు వచ్చేదో కూడా తెలిసేది కాదని, కానీ నేటి కూటమి ప్రభుత్వం పేదవారికి అండగా ఉండాలి అనే మంచి ఉద్దేశంతో అప్లై చేసుకున్న పది రోజుల్లో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వారి వైద్య ఖర్చులకు సహాయం అందించడం జరుగుతోంది అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకోసం సహాయం అందుకున్న వారు మంత్రి కొల్లు రవీంద్ర కృషిని మరిచిపోలేమని వారి మాటలతో చెబుతుంటే ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. పేదవారికి అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, 46వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, గండికోట అంజిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వంకా వెంకటేశ్వరరావు, వేముల బుజ్జి, చిన్నం సురేష్, మెండెల క్రాంతి కుమార్, కోన సుబ్రహ్మణ్యేశ్వర రావు, జన్ను వెంకటేశ్వరరావు, అచ్యుత్ కుమార్, పద్మనాభుని శేఖర్, అంజి, నిజాముద్దీన్, బాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**

O.S. NO. 271 OF 2025

BETWEEN:
Smt. G. Sarojini …Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Defendants

To,
1. Smt. Kodali Radhakrishna Jyothi, W/o. Late K. Narsimha Rao, Aged about years, Occ: Housewife H.No. 2-86, Elamarru, Krishna District Andhra Pradesh - 521148

Whereas the above named plaintiff has filed a suit in O.S. No. 271 of 2025, along with IA No.481 of 2025 and IA No.482 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking a declaration that the plaintiff is the absolute owner and possessor of the schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on aplot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9,9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for consequential injunctions and other reliefs. Whereas ordinary service of summons on you, the Defendant No.1, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.

You are therefore required to appear in personbefore the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao, Advocates
Ameerpet, Hyderabad. Ph:7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**

I.A. NO. 481 OF 2025
IN
O.S. NO. 271 OF 2025

BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants

To,
1. Smt. Kodali Radhakrishna Jyothi, W/o. Late K. Narsimha Rao, Aged about years, Occ: Housewife H.No. 2-86, Elamarru, Krishna District, Andhra Pradesh - 521148

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No.. 481 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking an ad-interim ex parte injunction against the respondents from interfering in any manner with the petitioner's peaceful possession over the petition schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on a plot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9, 9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for other reliefs. Whereas ordinary service of summons on you, the Respondent No.1, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.

You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao, Advocates
Ameerpet, Hyderabad. Ph:7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**

I.A. NO. 482 OF 2025
IN
O.S. NO. 271 OF 2025

BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants

To,
1. Smt. Kodali Radhakrishna Jyothi, W/o. Late K. Narsimha Rao, Aged about years, Occ: Housewife H.No. 2-86, Elamarru, Krishna District Andhra Pradesh - 521148

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 482 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking an ad-interim ex parte injunction against the respondents from creating any third party interest by way of a conveyance deed or any other document over the petition schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on a plot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9, 9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for other reliefs. Whereas ordinary service of summons on you, the Respondent No.1, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.

You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao, Advocates
Ameerpet, Hyderabad. Ph:7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**

I.A. NO. 620 OF 2025
IN
O.S. NO. 271 OF 2025

BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants

To,
1. Smt. Kodali Radhakrishna Jyothi, W/o. Late K. Narsimha Rao, Aged about years, Occ: Housewife H.No. 2-86, Elamarru, Krishna District Andhra Pradesh - 521148

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 620 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking permission to bring on record the Certified Copy of Exhibit A-15 (Memo), which was filed and marked as an exhibit by Respondent/Defendant No. 3 herein, in O.S. No. 407 of 2024 on the file of the Hon'ble II Additional District Judge, Rangareddy District at L.B. Nagar, along with the Application filed under the RTI Act and the Reply given by the Public Information Officer. Whereas ordinary service of summons on you, the Respondent No.1, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.

You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao, Advocates
Ameerpet, Hyderabad. Ph:7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**

I.A. NO. 694 OF 2025
IN
O.S. NO. 271 OF 2025

BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors… Respondents/Defendants

To,
1. Smt. Kodali Radhakrishna Jyothi, W/o. Late K. Narsimha Rao, Aged about years, Occ: Housewife H.No. 2-86, Elamarru, Krishna District, Andhra Pradesh - 521148

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 694 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking permission to bring on record the Certified Copy of Exhibit A-2 (Legal Notice), Exhibits A-3 and A-4 (Postal Receipts and Postal Tracking Reports), Exhibit A-10 (Agreement of Sale dated 05.08.2022), and Exhibit A-11 (Receipt), which were filed and marked as exhibits by Respondent/Defendant No. 3 here in, in O.S. No. 407 of 2024 on the file of the Hon'ble II Additional District Judge, Rangareddy District at L.B. Nagar.Whereas ordinary service of summons on you, the Respondent No.1, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.

You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao, Advocates
Ameerpet, Hyderabad. Ph:7780384061

# బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తాం



**శాసనసభ్యులు, కాగిత కృష్ణ ప్రసాద్ వెల్లడి**

**పెడన మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకులకు జీతాలు పెంచి ప్రతి ఎండోమెంట్ దేవాలయ కమిటీలతో అర్చకులతో పాటు ఒక బ్రాహ్మణుడికి సమితి సముచిత స్థానం కల్పించడం జరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే కాకతీయ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు నూతనంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపబడిన పి. వి. ఫణి కుమార్ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను శుక్రవారం పార్టీ కార్యాలయంలో కలిశారు. అనంతరం బ్రాహ్మణులు అంతా వేదమంత్రాల తో ఎమ్మెల్యేకు ఆశీర్వచనాన్ని అందించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి బ్రాహ్మణుల సమస్యలు తదితర విషయాలపై చర్చించి, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అమలు చేసే పథకాల వివరాలు తెలియచేసే కరపత్రాలను పి. వి. ఫణి కుమార్ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పెడన శాసనసభ్యులు, కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకుల జీతాలు పెంచి, ప్రతి ఎండోమెంట్ దేవాలయ కమిటీలలో అర్చకుల తో పాటు ఒక బ్రాహ్మణుడికి సముచిత స్థానం కల్పించడం జరిగింది అన్నారు. పెడన నియోజకవర్గంలో బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాము అన్నారు. బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బ్రాహ్మణుల సమస్యలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి పెడన బ్రాహ్మణ సంఘం నాయకులతో తీసుకువెళ్లడం జరిగిందని, ఆ సమస్యలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, అందువల్ల గత వైసిపి పాలనలో నిరుపేద బ్రాహ్మణులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడ్డారని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లినామని, మరలా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించేలా కృషిచేసి, నిరుపేద బ్రాహ్మణులను ఆదుకోవాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరేమని పేర్కొన్నారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క బ్రాహ్మణు లు సభ్యత్వం తీసుకుని, క్రెడిట్ సొసైటీ ద్వారా అరుంధతి సూక్ష్మ రుణ పథకం, వశిష్ట సూక్ష్మ రుణ పథకం, అర్చక మిత్ర పథకం, పురోహిత మిత్ర పథకం, బ్రాహ్మణ ఎంప్లాయిస్ కు పర్సనల్ లోన్స్, మార్ట్ గేజ్ లోన్స్, ఉన్నత విద్యా రుణాలు ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పి. వి. ఫణికుమార్ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ద్వారా బ్రాహ్మణ సంఘ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన బ్రాహ్మణ సంఘం నాయకులు, మల్లంపల్లి శ్రీనివాస్, సింగరాజు బాలసుబ్రమణ్యం, మల్లంపల్లి కుమార్, రామన్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసన్న, మోపర్తి సుబ్రమణ్యం, వేమూరి నాగసాయి, మచిలీపట్నం వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, చోడవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య చెప్పేందుకు వచ్చిన వారిపై పంచాయతీ కార్యదర్శి ఆగ్రహం





**కార్యాలయం ముందు ధర్నా చేసిన ఆర్యవైశ్యులు**

**కార్యదర్శి క్షమాపణ చెప్పడంతో సద్దుమణిగిన వివాదం**

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు గ్రామపంచాయతీ కార్యదర్శి వైఖరిని నిరసిస్తూ గ్రామంలోని ఆర్యవైశ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులపై కార్యదర్శి దురుసుగా ప్రవర్తించడంతో పాటు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్థానిక విజయవాడ రోడ్డులో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద పంచాయతీ డ్రైన్ సమస్య గురించి మాట్లాడేందుకు పలువురు సంఘ నాయకులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లారు. పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీం కు వీరు తమ సమస్యను వివరించగా తర్వాత చేస్తానని ఆయన సమాధానం ఇచ్చారు. గతంలో కూడా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినా ఇప్పటివరకు పరిష్కరించలేదని, ఈ సమస్యనైనా వెంటనే పరిష్కరించాలని వారు కోరగా దీనిపై ఆగ్రహించిన కార్యదర్శి సలీం వారిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మీకు పని ఏమీ లేదా ఎన్నిసార్లు తమ కార్యాలయానికి వస్తారంటూ వారిపై చిందులు వేశారు. అంతేకాక వారిపై అనుచిత వ్యాఖ్యలు కూడా చేయడంతో ఈ హఠాత్పరిణామానికి నివ్వెరబోయిన సంఘ ప్రముఖులు తమ సంఘస్తులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యదర్శికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమాచారం తెలిసిన జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఆ పార్టీ నాయకులు, అలాగే స్థానిక ఎస్సై రాజేంద్రప్రసాద్ లు సమస్యను పరిష్కరించుకోవాలని ఫోన్ ద్వారా కార్యదర్శికి సూచించారు. దీనితో పంచాయతీ కార్యదర్శి సలీం సంఘ నాయకులను కార్యాలయంలోనికి పిలిచి క్షమాపణ చెప్పడంతో పాటు డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని, వెంటనే యంత్రాన్ని పంపి పనులు చేయిస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించి వెనుదిరిగారు.

## నదిలో ఈతకు వెళ్లిన స్కూల్ పిల్లలను రక్షించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డి.సి.పి.లు కృష్ణ కాంత్ పాటిల్, బి.లక్ష్మీ నారాయణ పర్యవేక్షణలో పోలీసు కమిషనరేట్ పరిధిలోని లా & ఆర్డర్ పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో, బ్లాక్ స్పాట్ ఏరియాలలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయా డ్రోన్ కెమెరాల ద్వారా, స్వయంగా పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కృష్ణలంక పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ 1828 జమేషు పి.సి. 2548 ఎస్.కె. జానీ అను వారు కృష్ణా నది ప్రాంతంలో బీటు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు పిల్లలు స్కూల్ కి వెళ్లకుండా ఇసుక తిన్నెలలోని నదిలో ఈత కొట్టడానికి వెళ్లినట్లు తెలుసుకుని వెంటనే వారిని పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారి వారి కుటుంబ సభ్యులను అప్పగించారు.

## కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందండి





**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులను కోరారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న గోనె సంచులు, రవాణా వాహనాలు, నమోదవుతున్న తేమశాతం వివరాలపై ఆరా తీశారు. రానున్న వారంలో వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, అవసరమైనన్ని గోనె సంచులు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వచ్చే ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఎలాంటి గందరగోళ పరిస్థితులకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని సాంకేతిక సిబ్బందికి సూచించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కోతలు కోయించాలని, పంట పక్వానికి రాకుండా ముందుగానే కోత కోసి దిగుబడి విషయంలో నష్టపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సహాయం పొందాలని రైతులకు సూచించారు. పర్యటనలో ముందుగా జిల్లా కలెక్టర్ భోగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన పలు రహదారుల నాణ్యతను పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ ఎన్వి రమణ రావు, డిప్యూటీ డిఈఈ మోజెస్, మచిలీపట్నం దక్షిణ మండల తహసిల్దార్ మధుసూదన్ రావు, ధాన్యం సేకరణ సాంకేతిక సిబ్బంది తదితరులు ఉన్నారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999